జల విలయం

జిల్లా వ్యాప్తంగా వరుణుడి ప్రతాపం

ఉగ్రరూపం దాల్చుతున్న రిజర్వాయర్లు, చెరువులు

పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు

భయం గుప్పిట్లో ముంపు బాధితులు

చర్యలు చేపట్టని మంత్రులు, అధికారులు

శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంది ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు చెరువులు మత్తడి దుంకుతున్నాయి. వాగులు ఉగ్రరూపం దాల్చడంతో పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కొన్ని గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఒకవైపు ఈ వర్షం, ఇంకో వైపున మున్నేరు ఉప్పొంగడంతో నగరంలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఖమ్మం నగరంలోని అనేక ప్రాంతాలు చెరువులను తలపించాయి. కొన్ని చోట్ల చెట్లు , మరికొన్నిచోట్ల విద్యుత్ స్థంబాలు విరిగాయి. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. అధికార యంత్రాంగాన్ని ముందస్తుగా అప్రమత్తం చేయక పోవడం, ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోకపోవడంతో దాని పర్యవసానాలను ప్రజలు అనుభవించాల్సి వచ్చింది. వరదలపై ప్రజలను ముందస్తుగా హెచ్చరించలేదని, బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియ చేపట్టలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు

మున్నేరుకు ఎగువన కురిసిన భారీ వర్షంతో ఆకేరు వాగు, పాకాల చెరువు పొంగాయి. దీంతో మున్నేరుకు వరద ఉధృతి పెరిగింది. ఆదివారం సాయంత్రం నాటికి ఖమ్మంలో మున్నేరు నీటి మట్టం 36 అడుగులకు చేరింది. దీంతో, మున్నేరు లోతట్టు ప్రాంతాలైన బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్, మాణిక్యనగర్, మోతీనగర్, పద్మావతి నగర్, దానవాయిగూడెం, ధంసలాపురం నీట మునిగాయి. ఇండ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు కట్టుబట్టలతో, ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. అధికారులు ఆదివారం ఉదయం నుంచి ఉపశమన చర్యలు చేపట్టారు, అప్పటికే నష్టం జరిగింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా నగరంలోని చైతన్య నగర్, కవిరాజ్‌నగర్, చెరువుబజార్, కూరగాయల మార్కెట్, మామిళ్లగూడెం తదితర ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. లకారం చెరువు దగ్గర గండి కొట్టి మున్నేరులోకి నీరు పారేలా చేయడంతో ఆయా ప్రాంతాలలో వరద నీరు తగ్గింది.

మూడు బ్రిడ్జిల మీదుగా రాకపోకలు బంద్

ఆదివారం సాయంత్రం నాటికి మున్నేరు నీటి మట్టం 36 అడుగులకు చేరింది. దీంతో కాల్వొడ్డు బ్రిడ్జి మీదుగా రాకపోకలను ఉదయం నుంచే అధికారులు నిలిపివేశారు. ప్రకాశ్ నగర్ బ్రిడ్జిపై నుంచి వరద ప్రవహిస్తుండటంతో ఆ మార్గంపై కూడా రాకపోకలను నిలిపివేశారు. కరుణగిరి బ్రిడ్జిపై నుంచి సాయంత్రం వరకు వాహనాలను అనుమతించారు. ఆ తరువాత నిలిపివేశారు.

– నమస్తే నెట్‌వర్క్

ఖమ్మం నగరంలో ఇళ్ల మధ్య చేరిన వరద నీరు

తిరుమలాయపాలెం: రాకాసీతండాలో ఉధృతంగా ప్రవహిస్తున్న ఆకేరు

తిరుమలాయపాలెం: బీరోలు పెద్ద చెరువు తెగిపోయి పొలాల్లో చేరిన నీరు

కొణిజర్ల: తీగలబంజర వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పగిడేరు

బోనకల్లు: కలకోట సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వైరా మున్నేరునది

పెనుబల్లి: ఇళ్లలోకి చేరిన వరదనీరు

కారేపల్లి: ఇంటిలోకి చేరిన వర్షపు నీళ్లు

వైరా టౌన్: పంట కాల్వలను తలపిస్తున్న రోడ్లు

ఖమ్మం రూరల్: ప్రకాశ్‌నగర్ మున్నేటి బ్రిడ్జిపై ప్రవహిస్తున్న వరద నీరు

తిరుమలాయపాలెం: కొక్కిరేణి-ఎర్రగడ్డ మధ్య బీటీ రోడ్డు తెగిపోయి ప్రవహిస్తున్న నీరు

కూసుమంచి: పాలేరులో నీట మునిగిన మినీ హైడల్ ప్రాజక్టు

చింతకాని: ప్రొద్దుటూరు-నేరడ గ్రామాల మధ్య కొట్టుకుపోయిన బ్రిడ్జి

చింతకాని: తెగిపోవడానికి సిద్ధంగా ఉన్న రాఘవాపురం చెరువుకట్ట

ఖమ్మం రూరల్: గుదిమళ్ల చెరువు అలుగు పోస్తున్న దృశ్యం

మధిర: పునరావాస కేంద్రంలో భోజనం అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్

ముదిగొండ: మేడేపల్లి - ధనియాలగూడెం మధ్య కల్వర్టుపై నుంచి ప్రవహిస్తున్న వాగు

ఎర్రుపాలెం: భీమవరం పెద్దచెరువుకు గండి

రఘునాథపాలెం: కోయచలక చెరువు మత్తడి దుంకడంతో కోయచలక-కోటపాడు ప్రధాన రోడ్డుకు పడిన గండి

ఖమ్మం రూరల్: రాంలీల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ముంపు బాధితులు

ఖమ్మం: వరద నీటిలో బండిని తీసుకెళ్తున్న యువకులు

ఖమ్మం: చెరువును తలపిస్తున్న రహదారి

ఖమ్మం: ఇళ్ల మధ్య రహదారిలో నిలిచిన నీరు

ఖమ్మం: పునరావాస కేంద్రానికి తరలుతున్న బాధితులు

కూసుమంచి: నాయకన్‌గూడెం వద్ద ఒక ఇంటి పైకప్పుపై ఉండటంతో వారిని రక్షించేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ వారితో మాట్లాడుతున్న కలెక్టర్

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు నాళ్లయింటు APGV Bank, AMH Branch Rep by its Chief Manager గారి సంజాయిషి మేరకు తెలియజేయునది ఏమనగా.. నాళ్లయింటు బ్యాంకు వద్దకు పల్లారేజ W/o.విష్ణువర్ధన్‌రెడ్డి R/o. సహకారనగర్, ఖమ్మం గారు దిగువ సూచించిన షెడ్యూలు ఆస్తిని తనకాజేసి రుణమును పొందుటకు వచ్చియున్నారు. వారు సదరు స్థిరాస్తిని శ్రీ నేలకుర్తి నర్సిరెడ్డి S/o. బుచ్చిరెడ్డి R/o. జగ్గుతండ, బయ్యారం మండలం మహబూబాబాద్ జిల్లా గారి వద్ద విక్రయ అగ్రిమెంటు చేసికొనియున్నారని, అట్టి స్థిరాస్తిని నర్సిరెడ్డిగారు, 1. శ్రీవంగ మందవ ప్రసాద్ S/o. గోపాల్‌రావు 2. శ్రీమతి మాగం రూపవతి W/o. వెంకటేశ్వర్లు 3. కొప్పెర లక్ష్మీనారాయణ S/o. తిరపయ్య గార్ల GPA Holder, కొప్పెర వాడి W/o. లక్ష్మీనారాయణ గార్ల వద్ద Reg Sale Dead 1687/2023 Dt: 13-02-2023 ద్వారా కొనుగోలు చేసినారని అట్టి దస్తావేజు షెడ్యూలులోని కొంత భాగం Plot No: 144 Partని శ్రీ కొప్పెర లక్ష్మీనారాయణ, నల్లమోతు నరసింహారావు S/o.దామోదరావు R/o.ఖమ్మం గారి వద్ద Reg Sale Dead 13875/2022 Dt: 16-11-2022 ద్వారా కొనుగోలు చేసినారని, అట్టి నల్లమోతు నరసింహారావు Plot No:143 Part, 144 Partను శ్రీ బుడిగె రోషయ్య S/o. లేటు కిష్టయ్య. 2. బుడిగె రాములు S/o. లేటు కిష్టయ్య 3. బుడిగె సక్కుబాయి W/o. లేటు కోదండయ్య గార్ల యొక్క Reg GPA dead No:21/2011 Dt:24-01-2011 ద్వారా నియమితులైన మానుకొండ రమురాం ప్రసాద్ గారి నుండి Reg Sale dead No: 8289/2012 Dt: 17-07-2012 ద్వారా కొనుగోలు చేసినారని తెలియజేసినారు. అట్టి దస్తావేజు విక్రయదారులైన 1.బుడిగె రోషయ్య. 2. బుడిగె రాములు, 3. బుడిగె సక్కుబాయి గార్లు, బుడిగె కిష్టయ్య గారికి వారసులమని, వారు Reg Sale dead No: 1754/1965 ద్వారా కొనుగోలు చేసినదానికి వారు తప్ప మరెవరు వారసులు లేరని తెలియజేసి Reg Sale dead No: 8289/2012 యొక్క దస్తావేజు షెడ్యూలు ఆస్తిని విక్రయముజేసినారు.

కావున సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా బుడిగె కిష్టయ్య వారసులమని తెలియజేసి Reg Sale dead No:8289/2012 ద్వారా 1.బుడిగె రోషయ్య. 2. బుడిగె రాములు, 3.బుడిగె సక్కుబాయి గారలు వారియొక్క Reg GPA holder మానుకొండ రమురాం ప్రసాద్ గారి ద్వారా విక్రయం చేసిన స్థిరాస్తిలోని బాగమైన క్రింది స్థిరాస్తిపై ఎవరికైన ఏమైన ఆధ్యంతరములు ఉన్నచో క్రింద సూచించిన అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనిచో ఎవరికిని ఎట్టి ఆధ్యంతరములు ఆక్షేపణలు లేవని భావించి నాళ్లయింటుకు బ్యాంకు శ్రీమతి పల్లా రోజ W/o. విష్ణువర్ధన్‌రెడ్డి గారికి రుణమును మంజూరు చేయగలరు. ఆ తదుపరి వచ్చు అధ్యంతరములు ఆక్షేపణలు చెల్లనేరవు.

షెడ్యూలు: ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలము, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బానాపురం హేవేలి రెవెన్యూ నెంబరు: 359లో బాకీస్తలం పాటు నెం: 4 Part విస్తీర్ణం: 13-00 చదరగు. పాటు నెం: 5 Part విస్తీర్ణం: 153-00 చదరగు. పాటు నెం: 6 Part విస్తీర్ణం: 6-42 చదరగు మరియు బానాపురం హేవేలి రెవెన్యూ సర్వే నెం: 356, బాకీస్తలం పాటు నెం: 144 Part విస్తీర్ణం: 26-88 చదరగు వెరశి ఏకబంధంముగా గల మొత్తం విస్తీర్ణం: 199-30 చదరగు నందు గ్రౌండ్ ఫ్లోర్‌లో సింగిల్ బెడ్ రూమ్ మరియు పస్ట్ ఫ్లోర్‌లో డబుల్ బెడ్ రూమ్ నిర్మించుచున్న సెమిఫినిష్డ్ RCC గృహము గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ వైశాల్యం 2351.07 Sq.Fts గల స్థిరాస్తికి హద్దులు: **తూర్పు:** పాటు నెం.6 Part మరియు మహమ్మద్ రఫీక్ పాషా గారి పాటు నెం: 143 Part & 144 Part, **పడమర:** 30 Ft వెడల్పు గల రోడ్డు. **ఉత్తరం:** పాటు నెం. 4 Part, 5 Part మరియు 6 Part, **దక్షిణం:** పాటు నెం: 144 Part.

ఇట్లు/- **CHINNALA SREENIVASA RAO,**
Advocate & Notary, B.Sc., BEd, B.L.,
Off: H.No: 9-5-88/1, SVP Road, Near Old Municipal Office, Khammam, Cell: 9652112122

ముంపు ప్రాంతాల్లో మంత్రి పర్యటన

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 1 : మండలంలోని వరద ముంపు ప్రాంతాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సాయంత్రం సందర్శించారు. కరుణగిరి ప్రాంతానికి చేరుకొని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. ఇళ్లలో ఇంకా ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. వారిని సురక్షితంగా బయటకు తీసుకురావాలని ఆదేశించారు.

ఇందిరమ్మ కాలనీని పరిశీలించిన డిప్యూటీ సీఎం

వైరాటౌన్, సెప్టెంబర్ 1: వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ కాలనీ పక్కన ఉన్న సోమవరం చెరువు పొంగి పక్కనే ఉన్న ఇందిరమ్మ కాలనీ ముంపునకు గురైంది. కాలనీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. ఆయన వెంనాయకులు ఏదునూరి సీతారాములు, శ్రీధర్, రాజశేఖర్, అశోక్ ఉన్నారు.

ప్రజాసేవలో బీఆర్ఎస్ కార్పొరేటర్

ఖమ్మం, సెప్టెంబర్ 1: నీట మునిగిన చెరువుబజార్ ప్రాంతంలోని బాధితులను ఆదుకోవడంలో బీఆర్ఎస్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ముందున్నారు. ఆయన శనివారం అర్ధరాత్రి నుంచే రంగంలోకి దిగారు. జడ్పీ కాలనీ, కవిరాజీ నగర్ రోడ్ నం 1,2,3,4,5,6లో ప్రాంతాలను కమిషనర్‌కు వీడియో కాల్‌లో చూపించారు.

జల దిగ్బంధంలో చిక్కుకున్న 9 మంది సేఫ్

ఖమ్మం, సెప్టెంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఖమ్మం నగరంలోని ప్రకాశ్ నగర్ బ్రిడ్జి వద్ద మున్నేరు వాగులో జల దిగ్బంధంలో చిక్కుకున్న 9 మంది తమను కాపాడాలంటూ ఉదయం నుంచి చేస్తున్న ఆర్తనాదాలకు రాత్రి 10 గంటల సమయంలో అధికారులు స్పందించారు. వరదలో చిక్కుకున్నా తమను పట్టించుకోవడం లేదని, కనీస సహాయక చర్యలు లేవంటూ ఖమ్మం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ ప్రాంతంలో పర్యటించిన సమయంలో బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేసి నిలదీశాయి. మంత్రి తుమ్మల.. కలెక్టర్, సీపీతో మాట్లాడి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. రాత్రి 10 గంటలకు ఫ్లడ్ లైట్లు, జేసీబీలో సాయంతో జల దిగ్బంధంలో ఉన్న వారి కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందిని పంపించారు. అయితే వరద ఉధృతి తగ్గడం.. వర్షం తెరిపివ్వడంతో 9 మంది అప్పటికే సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారని ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది నిర్ధారించారు. ఉదయం నుంచి పడిగాపులు కాసిన 9 మంది ఇళ్లకు చేరడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

నేడు విద్యాసంస్థలకు సెలవు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 1: వరదల నేపథ్యంలో సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు డీఈవో ఒక ప్రకటనలో తెలిపారు. యాజమాన్యాలు.. విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారాన్ని చేరవేయాలని కోరారు.

విద్యుత్ సిబ్బంది సేవలు భేష్

పెనుబల్లి, సెప్టెంబర్1: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ అంతరాయం కలిగింది. ఆదివారం ఉదయం కురిసిన వర్షానికి తాళ్లపెంటలో 11కే.వీ. విద్యుత్‌వైర్ తెగి ఇళ్లపై పడింది. విషయం తెలుసుకున్న లైన్‌మెన్ శ్రీనివాసరావు హుటాహుటిన విద్యుత్ మరమ్మతులు చేపట్టి అంతరాయం లేకుండా చేశారు. లైన్‌మెన్ శ్రీనివాసరావు, సిబ్బంది విద్యుత్‌ను పునరుద్ధరించడాన్ని వారి సేవలను కొనియాడారు.

కేజీబీవీ విద్యార్థులకు వైద్య పరీక్షలు

చింతకాని, సెప్టెంబర్ 1: చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని లచ్చగూడెం కస్తూర్బా ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థినులకు మండల వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు గర్భిణులకు సుఖప్రసవాలు చేస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ అన్నారు. ఆదివారం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ మల్లికకు ఆదివారం పురిటి నొప్పులు రావడంతో ఖమ్మం వైపు రహదారి మూసివేయడంతో చింతకాని పీహెచ్‌సీకు కుటుంబ సభ్యులు తరలించారు.

డెంగీతో విద్యార్థిని మృతి

పెనుబల్లి, సెప్టెంబర్ 1: డెంగీతో విద్యార్థిని మృతిచెందిన ఘటన కల్లూరులోని అంబేద్కర్‌నగర్ ఆదివారం చోటు చేసుకుంది. అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఫొటోగ్రాఫర్ మేకల ఆదినారాయణ కుమార్తె మేకల సాత్విక(15) డెంగీతో మృతిచెందింది.

రైల్వే ప్రయాణికులకు 'లయన్స్' సేవలు

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 1: వర్షాలు, వరదల కారణంగా ఖమ్మం మీదుగా వెళ్లే అన్ని రకాల రైళ్లను రైల్వే అధికారులు రద్దు చేశారు. దీంతో అనేకమంది ప్రయాణికులు ఖమ్మం రైల్వే స్టేషన్‌లోనే చిక్కుకుపోయారు. వారికి ఆదివారం ఖమ్మం లయన్స్ క్లబ్ బాధ్యులు ఆహార పొట్లాలు, మంచినీటి బాటిళ్లు, పండ్లు, బిస్కెట్లు అందించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ

ఖమ్మం, సెప్టెంబర్ 1 : ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం పర్యటించారు. ఉదయం 8 నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించారు. ఫోన్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డికి రెండు నియోజకవర్గాల్లో నెలకొన్న పరిస్థితి గురించి వివరించారు. అలాగే ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి.. వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టిన చర్యల గురించి ఆరా తీశారు.

మేయర్ పర్యటన

ఖమ్మం, సెప్టెంబర్ 1: నగరంలోని కాల్వొడ్డు, బొక్కల గడ్డ, వెంకటేశ్వర నగర్, సారథీనగర్, పద్మావతి నగర్ తదితర ప్రాంతాల్లో మేయర్ పునుకొల్లు నీరజ పర్యటించారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులను కోరారు.

వాగులో కొట్టుకుపోయిన యువకుడి మృతి

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 1: మండలంలోని భీమవరం పంచాయతీ భవానీపురానికి చెందిన యువకుడు వాగులో కొట్టుకుపోయి మృతిచెందాడు. గ్రామానికి చెందిన రాఘవరావు కుమారుడు సాంబశివరావు(18) శనివారం వాగు ఉధృతికి కొట్టుకుపోయి ఆదివారం మృతదేహం లభ్యమైంది. భీమవరానికి చెందిన ముగ్గురు యువకులు కొట్టుకుపోగా వాగు సమీపంలో సాంబశివరావు మృతదేహాన్ని కనుగొన్నారు.

తీవ్ర విషాదాన్ని నింపిన వరుణుడు

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 1: ఉహించని విధంగా కురిసిన వర్షం పలు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. లోతట్టు ప్రాంతాల్లోకి వరద రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధికారులు పునరావస కేంద్రాలు ఏర్పాటు చేశారు. వరద ఉధృతి మరింత పెరుగుతుండడంతో నాయుడుపేట, జలగంనగర్, సాయిప్రబాత్ నగర్, టెంపుల్ సిటి ఏరియాల్లో పలు కుటుంబాలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.

నేటి 'ప్రజావాణి' రద్దు

ఖమ్మం, సెప్టెంబర్ 1: భారీ వర్షాలు, వరదల కారణంగా నేడు (సోమవారం) జరగాల్సిన ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.